సీసీ రోడ్డు పనులు ప్రారంభం

చిలుకానగర్ డివిజన్ కల్యాణపురిలోసీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

రామంతాపూర్,జూలై 14 : చిలుకానగర్ డివిజన్ పరిధిలోని నార్త్ కల్యాణపురిలో రూ.35 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఆదివారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్‌తో కలిసి ప్రారంభించారు.చిలుకానగర్ అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు.దశలవారీగా పెండింగ్ పనులను పూర్తి చేస్తామన్నారు. కార్పొరేటర్ గీతా మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని ప్రాంతాలను సమన్యాయం చేస్తూ అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండల్‌రెడ్డి,జగన్,బింగిశ్రీనివాస్,శ్రీనివాస్‌యాదవ్,నరేశ్,రవీందర్‌రెడ్డి, శ్రీనివాస్,కాలనీ వాసులు పాల్గొన్నారు.

రైల్వే చక్రబంధం నుంచి విముక్తి కల్పిస్తాం:ఎమ్మెల్యే

క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జూలై 14: ప్రజలకు రైల్వే చక్రబంధం నుంచి త్వరలో విముక్తి కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేకు బీజేపీ నాయకులు స్థానిక సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న రైల్వే ఆర్‌యూబీ, ఆర్‌ఓబీలను రైల్వే శాఖ, రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో పూర్తి చేస్తామన్నారు. అల్వాల్ సర్కిల్‌లో సీసీ రోడ్లు, డ్రైనేజీలను ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, మల్లికార్జున్ యాదవ్, పద్మిని, సుజాత, అజిత్‌సాయి, రమేష్, ఆనంద్, నవీన్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కారానికి ఎంపీకి వినతి

ఎంపీ ఈటలను కలిసిన బీజేపీ నాయకులు, బ్రాడ్‌వే కాలనీవాసులు

మేడ్చల్, జూలై 14 : మేడ్చల్ పట్టణంలోని 3వ వార్డు బ్రాడ్‌వే కాలనీ తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీ ఈటల రాజేందర్‌ను కాలనీవాసులు కోరారు. ఆదివారం బీజేపీ నేతలు జాకట్ ప్రేమ్‌దాస్, కొండం ఆంజనేయులు ఆధ్వర్యంలో ఎంపీని తన నివాసంలో కలసి తాగునీటి సమస్యతో పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఇందుకు ఎంపీ స్పందిస్తూ అధికారులతో మాట్లాడి, పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుధాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, వంశీ, బాలకృష్ణ, శ్రవణ్, శ్రీకాంత్, సురేశ్, నర్సింహారెడ్డి, మల్లన్న, ప్రభు, కృష్ణ, సురేష్ రెడ్డి, శంతన్, శివకుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపాలిటీ చైర్మన్ చంద్రారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జూలై 14: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి అతి పవిత్రమైనదని నాగారం మున్సిపాలిటీ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు. నాగారం, దమ్మాయిగూడ టీచర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా, స్కూల్ అసిస్టెంట్‌లుగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ హాజరయ్యారు.కార్యక్రమంలో నాగారం, దమ్మాయిగూడ టీచర్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎల్ మర్రి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజు, గౌరవ అధ్యక్షుడు రెడ్యానాయక్, కోశాధికారి మధుసూదన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

సంస్కృతి టౌన్‌షిప్‌లోచెత్తను స్వచ్ఛవాహనంలో వేస్తున్న కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు.

ఘట్‌కేసర్,జూలై14: పరిసరాల పరిభ్రతతోనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి అన్నారు.ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీ పరిలోని పలు కాలనీల్లో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్నోజిగూడలో నీటి కుంటలలో దోమల నివారణ మందులను వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కురుస్తున్న వర్షాలకు ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. చెత్తను ప్రతిరోజు మున్సిపాలిటీ వాహనానికి అందించాలన్నారు.అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్‌లో ఆదివారం ప్రత్యేక పరిశుభ్రత కార్యక్రమాన్ని కౌన్సిలర్ బి.హరిప్రసాద్‌రావు నిర్వహించారు.సిబ్బందితో పాటు ఆయన చెత్తను తొలగించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ఉప్పల్, జూలై 14: నాచారంలోని సావర్కర్‌నగర్‌లో మున్నూరు కాపు సంఘం భవనం ప్రాంతంలో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్నూరు కాపు సంఘం నాయకుల ఆధ్వర్యంలో పలువురు విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యసలహాదారు చంద్రయ్య, గీత, నిర్మల, ప్రొ.సత్యనారాయణ, భూపాల్, మల్లేష్, అధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి మహేందర్, కోశాధికారి యాదగిరి, సభ్యులు రాజిరెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్, నరసింహ, వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు అందజేస్తున్న మున్నూరుకాపు ప్రతినిధులు

బోనాలు ఊరేగింపులో పాల్గొన్న విష్ణు శౌర్య, మహిళలు

అమ్మా.. బైలెల్లినాదో..

- ఏడుగళ్ల వరకు పల్లకి ఊరేగింపు
- మేడ్చల్‌లో ఘనంగా బోనాలు
- ఆకట్టుకున్న శివసత్తుల పూనకాలు

మేడ్చల్,జూలై 14: మేడ్చల్ పట్టణంలో ఆషాఢమాస బోనాల పండుగ ఆదివారం ఘనంగా జరిగింది. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో వచ్చే రెండో ఆదివారం విష్ణు శౌర్య బోనాల మహోత్సవాన్ని నిర్వహిస్తుంటారు.ఇందులో భాగంగా మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని సూర్యనగర్ కాలనీ నుంచి ఏడుగళ్ల వరకు పల్లకి ఊరేగింపును వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారికి బోనం సమర్పించారు.

మల్కాజిగిరిలో ఘటం ఊరేగింపు

మల్కాజిగిరి, జూలై 14: బోనాల పండుగ ఘటం ఊరేగింపు వైభవంగా జరిగింది. ఆదివారం సాయంత్రం మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ ఆధ్వర్యంలోమల్కాజిగిరిలో ఘటం ఊరేగించారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంజులగౌడ్, మండల రాధ తదితరులు పాల్గొన్నారు.

వారాహిదేవికి భక్తుల పూజలు

హెచ్‌బీకాలనీ తిరుమలనగర్ శ్రీపోచమ్మ ముత్యాలమ్మ ఆలయంలో జరుగుతున్న శ్రీ వారాహి దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేకపూజలు, అభిషేకాలు, పుష్పాభిషేకాలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు భద్రీనాథ్ శర్మ, అధ్యక్షులు బ్రహ్మచారి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాధికారి రాజు, భక్తులు, పాల్గొన్నారు. -కాప్రా

నేడు బోనాల చెక్కులు పంపిణీ

కాప్రా, జూలై 14: ఉప్పల్ నియోజకవర్గంలోని పలు ఆలయాల్లో బోనాల పండుగ నిర్వహణకు సంబంధించిన చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని కుషాయిగూడలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 10గంటల నుంచి నిర్వహించనున్నట్టు దేవాదాయ శాఖ నియోజకవర్గ ఇన్‌చార్జి ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం విచ్చేసి చెక్కులను పంపిణీ చేస్తారని ఈఓ తెలిపారు. ఆలయాల్లో బోనాల పండుగ నిర్వహణ కమిటీ ప్రతినిధులు, కార్పొరేటర్లు దేవాలయకమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు హాజరు కావాలని ఇన్‌చార్జి ఈఓకోరారు. నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, అధికారులకు సమాచారం ఇచ్చినట్టు ఆమె వెల్లడించారు.

ఆగస్టులో పలు చోట్ల బోనాలు

ఘట్‌కేసర్,జూలై14: ఆగస్టు 4న పోచారంమున్సిపాలిటిటీ అన్నోజిగూడలో, 18న ఘట్‌కేసర్‌లో బోనాల ఉత్సవాలను నిర్వహించాలని ఆదివారం అన్నోజిగూడలో పోచారం చైర్మన్ బి.కొండల్‌రెడ్డి, ఘట్‌కేసర్‌లో చైర్‌పర్సన్ ముల్లి పావనీ జంగయ్య యాదవ్ అధ్యక్షతన గ్రామస్తులు సమావేశమైనిర్ణయించారు.మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆలయాల వద్ద పరిశుభ్రత, ఆలయాలకు రంగులు, విద్యుత్ లైట్ల ఏర్పాటు, రోడ్ల పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టాలని గ్రామస్తులు,కుల సంఘాల పెద్దలు నిర్ణయించారు. ఎలాంటి ఆవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

పీర్జాదిగూడ కార్పొరేషన్‌లో..

పీర్జాదిగూడ: పీర్జాదిగూడ కార్పొరేషన్ పరధి ప్రాంతాల్లో బోనాల పండుగ తేదీ ఖరారుపై మేడిపల్లి శ్రీవీరాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ శివకుమార్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, పట్టణ పెద్దలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధుల సమక్షంలో ఆషాడ మాసం ఆగస్టు 4న ఆదివారం బోనాల పండుగను జరుపుకొనుటకు ఏకగ్రీవంగా తీర్మానించారు.కార్యక్రమంలో కమిషనర్ త్రిలేశ్వర్‌రావు, కార్పొరేటర్లు, సీఐ గోవిందరెడ్డి,పెద్దలు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి: ఎంపీ

సమస్యలను పరిష్కరించాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

నేరేడ్‌మెట్, జూలై 14: మల్కాజిగిరి నియోజవర్గంలోని ప్రతి డివిజన్ అభివృద్ధి కృషి చేస్తామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం వినాయకనగర్ డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి, మౌలాలి కార్పొరేటర్ సునితతో కలిసి ఆయన పర్యటించారు. స్థానికులు ఎంపీ ఈటలలకు ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. అందుకు ఎంపీ స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ బీజేవైఎం అధ్యక్షులు భాను ప్రకాష్, నాయకులు శేఖర్ యాదవ్, నర్సింహారావు, నవీన్, శ్రవన్, ఓంప్రకాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యమకారులు

మల్కాజిగిరి, జూలై 14: తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం న్యాయం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం అల్వాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి బిల్లును ప్రవేశపెట్టాలని అన్నారు. రాబోయేతరాలకు ఉద్యమ చరిత్ర తెలియడానికి డాక్యుమెంటరీని తయారుచేయాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ శ్రీనివాస్, జ్యోతిరెడ్డి, వీరాస్వామి, దయానంద్, సందీప్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న చిన్నారుల భరతనాట్యం

చిన్నారుల భరతనాట్యం.

రామంతాపూర్, జూలై 14 : వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఉప్పల్ మినీ శిల్పారామంలో ఆదివారం చిలంక నాట్య కళాక్షేత్ర సంధ్యమోల్ శిష్యబృందం చిన్నారుల భరతనాట్య ప్రదర్శన ఆహూతులను ఎంతో ఆకట్టుకుంది. పుష్పాంజలి, అలరింపు, తోదయం, జతిస్వరం, శ్రీరామాపదం కీర్తనలు ప్రదర్శించారు. అభిజ్ఞ,భవ్య,భవ్య,మిషిక, అద్విత,ఆధ్య, కనిష్క,బబిత తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వృద్ధుడి మృతదేహం లభ్యం

శామీర్‌పేట, జూలై 14: గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహం లభ్యమైన సంఘటన జీనోమ్ వ్యా లీ పోలీస్ స్టేష న్ పరిధిలో ఆదివా రం వెలుగు చూ సింది. పోలీసుల కథనం ప్రకారం.. జీనోమ్‌వాలీ పోలీస్ స్టేషన్ పరిదిలో ఈనెల 12న గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అం దించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసుల శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుడు 60 నుంచి 65 సంవత్సరాల మధ్య వయస్సులో ఉండి యాచకుడిగా జీవనం సాగిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కీసరగుట్టలో నేడు మహాన్యాస రుద్రాభిషేకం

కీసర, జూలై 14: కీసరగుట్టలో సోమవారం గర్భాలయంలో స్వామి వారికి మహాన్యాస రుద్రాభిషేకాన్ని నిర్వహిస్తున్నట్లుఆలయ చైర్మన్ నాగలింగంశర్మ తెలిపారు.

బీజేపీ నాయకుల అరెస్టు

కీసర, జూలై 14: సీఎం రేవంత్‌రెడ్డి ఆదివారం అబ్దుల్లాపూర్‌మెట్‌లోని లష్కర్‌గూడ గ్రామంలో పర్యటించనున్న నేపథ్యంలో కీసర బీజేపీ నాయకులను స్థానిక పోలీసులు అరెస్టు చేసి పోలీసుస్టేషన్‌లో పెట్టా రు. అరెస్టు అయినవారిలో నాయకులు వెంకట్‌రెడ్డి, కృష్ణ, వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ రావు, బాల్‌రాజ్ యాదవ్ ఉన్నారు.

ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నాం..

దుండిగల్, జూలై 14 : నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత, దుండిగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్ శంభీపూర్‌కృష్ణ అన్నారు. శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, సంక్షేమ సంఘాల ప్రతినిధులు ఆదివారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కృష్ణను కోరగా.. ఆయన సానుకూలంగా స్పందించారు.

కాలనీని ముంచెత్తుతున్న మురుగునీరు

- 24ఏండ్లు మురుగునీటితో తప్పని తిప్పలు
- డ్రైనేజీ వ్యవస్థ లేక కాలనీవాసుల ఇబ్బందులు
- రోగాల పాలవుతున్న శివాజీనగర్ వాసులు
- ఎన్నిసార్లు వేడుకున్నా..పట్టించుకునే వారు లేరు..



శివాజీనగర్‌లో ఇండ్ల మధ్య జీవనదిలా పారుతున్న మురుగునీరు

జవహర్‌నగర్,జూలై14: డ్రైనేజీ వ్యవస్థలేక ఆ కాలనీవాసులు అవస్థలు ఇన్నిఅన్నీ కావు..దుర్గంధం భరించలేక ఆరోగ్యం పాడవుతుంది... చేసిన కష్టం దవాఖానల్లో ఖర్చువుతుంది.. జీవనదిలా మురుగు పారుతుంటే... అలువైపు అధికారులు కానీ.. ప్రజాప్రతినిధులు కానీ తొంగిచూరడు.. ఓట్లు వేసి గెలిపించాం... మా కాలనీ మీకు ఇప్పుడు గుర్తుకు వస్తలేదా అని జవహర్‌నగర్ కార్పొరేషన్‌లోని శివాజీనగర్‌కాలనీ వాసులు ప్రశ్నలు సంధిస్తున్నారు...మాపై దయచూపి సమస్యను వెంటనే పరిష్కారం చేయాలంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

జీవనదిలా మురుగు పారుతున్న పట్టించుకోరా...?

కాలనీలో రోడ్డుపై మురుగు జీవనదిలా పారుతున్న పాలకులకు కనువిప్పు కలుగతాలేదు. మట్టి రోడ్డు కూడా సరిగా లేకపోవడం, మురుగు నీరు రోడ్డు మధ్యలోనే పారుతుండటంతో కాలనీవాసులు కష్టాలు వర్ణనాతీతం. వాహనాలు ఇంటి ముందుకు రావాలంటే రాలేని దౌర్భగ్యస్థితిలో కాలం వెళ్లదీస్తున్నాం.

కన్నెత్తి చూడని పాలకవర్గం, అధికారులు

శివాజీనగర్ రోడ్డుపై మురుగు ఏరులై పారుతున్న పాలకవర్గం, అధికారులు కన్నెత్తి చూడనట్టు వ్యవహరిస్తున్నారు. మలేరియా, డెంగీ వ్యాధులతో భరించలేకపోతున్నారు.

అత్యవసర సమయంలో అంబులెన్స్ కూడా కాలనీకి రాలేని దుస్థితి.ఉన్నతాధికారులు శివాజీనగర్‌కాలనీపై దృష్టి సారించి సమస్యను పరిష్కారించాలని కోరుతున్నారు.

24 ఏండ్ల నుంచి ఇబ్బందులు పడుతున్నం..

24ఏండ్ల నుంచి శివాజీనగర్‌లో ఇలానే కాలం వెళ్లదీస్తున్నాం. అభివృద్ధి పనులకు శివాజీనగర్ ఆడమదూరంలో ఉంది. దోమ లు, ఈగలతో అనారోగ్యాల పాలవుతున్నం.డివిజన్ కార్పొరేటర్ దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపన పోలేదు. ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నాం... మా కాలనీ మాత్రం ప్రగతికి నోచుకోవడం లేదు. అధికారులు మా కాలనీలోని మురుగు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. **-హేమలత, గృహిణి, శివాజీనగర్, జవహర్‌నగర్**

మురుగుతో ముప్పతిప్పలు పడుతున్నాం..

మురుగు నీటితో ముప్పుతిప్పలు పడుతున్నాం. వర్షం వచ్చిందంటే మురుగు నీరు ఇంట్లోకే వస్తాది. మా ఇంటికి బంధువులు రావాలన్న రాలేని పరిస్థితి నెలకొంది. పొద్దంతా పనికి వెళ్లి ఇంటికి వచ్చి సేదాతీరుదామనుకుంటే... దుర్వాసనతో ఉక్కిరిబిక్కిరి కావాల్సి వస్తుంది. భూగర్భ డ్రైనేజీని నిర్మించి మా బాధలు తప్పేలా చూడాలని కోరుతున్నాం.

- మహాలక్ష్మి, శివాజీనగర్, జవహర్‌నగర్

సమస్యకు వెంటనే పరిష్కారం చూపుతాం..

మురుగు సమస్యకు వెంటనే పరిష్కారం చూపుతాం. జవహర్‌నగర్ అంతాటా మురుగు రహిత నగరంలా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. శివాజీనగర్ సమస్య నా దృష్టికి వచ్చింది. కార్పొరేషన్‌లో సమస్యలకు పరిష్కారం చూపుతున్నాం. భూగర్భ డ్రైనేజీ పనులు త్వరలోనే జరిగేలా చేస్తాను.

-తాజ్‌మోహన్‌రెడ్డి, కమిషనర్ జవహర్‌నగర్

PUBLIC NOTICE

This is to inform general public that my client **Smt. Kayala Kiranmai, D/o. Srinivasa Rao,** R/o. Bhavani Nagar, Mallapur, Hyderabad, has entered into an Agreement of Sale with Smt. Shainaz Begum, W/o. Syed Ismail, R/o. Kapra Lake, Hyderabad-500094, to purchase the H.No.1-4-200/152-B(PTI No.1010100863) Plot No 152-B admeasuring of 143 Sq. Yards., with 900 SFT RCC situated at Eshwaripuri Colony, Kapra, under GHMC Kapra Circle, Medchal-Malkajgiri District and paid substantial amount towards the part payment. Incase if any person/ persons having interest/claim over the above said property they may contact the undersigned with relevant documents, within 10 days from the date of publication of this notice. Thereafter no claim will be entertained and my clients will proceed for execution of Sale Deed.

Sd/- **Dr.P. Ramaswamy**, Advocate
H.No. 1-4-200/152-B, Plot No. 152-B
Cell: 9533721229

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియ జేయునది ఏమనగా నా క్లయింట్ అయిన శ్రీ బండారి సురేందర్ తండ్రి: కేహరి, వయస్సు: 51 సం॥లు, వృత్తి : వ్యాపారం, నివాసం: ఇ.నెం. 8-3-41/A/8, పాత బీట్‌బజార్, వరంగల్ చౌరస్తా, వరంగల్. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాఘట్‌కేసర్ మండలం మరియు గ్రామంలోగల సర్వే నెం. 193, 194 మరియు 195 పార్టీ, విస్తీర్ణం: 300.00 చ.గ.లు దీనికి సరియగు 250.83 చ.మీ.లు గల ప్లాట్ నెం. S1-118ని శ్రీమతి సంధ్యారాణి కొడాలి W/o కృష్ణారెడ్డి, వయస్సు: 37 సం॥లు, వృత్తి: ప్రభుత్వ ఉద్యోగి, నివాసం: ఇ.నెం. 22-8-87, సాయిమాతంగి కాలనీ, FCI రోడ్డు, జ్యోతినగర్ ఎన్ఓ., ఏపీ కాలనీ, కరీంనగర్ జిల్లా గారి అగ్రిమెంట్ ఆఫ్ హోల్డర్ నిమ్మతి ప్రభాకర్‌రెడ్డి, తండ్రి: నిమ్మతి రామకృష్ణ, వయస్సు: 50 సం॥లు, వృత్తి: బిజినెస్, R/o ఇ.నెం. 1-119/9A, గాంధీనగర్, ఘట్‌కేసర్ గ్రామం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాగారితో భూమి విక్రయ ఒప్పందం ఏర్పరచుకొని కొంత విక్రయ ధనం ఇవ్వడం జరిగింది. ఇట్టి భూమి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు ముందు ఈ ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా, ఎవరైనా ఈ భూమిపై హక్కు లేదా ఇతరాత్ర ఎట్టి అభ్యంతరములున్నచో ఈ ప్రకటన జారీ చేసిన (7) ఏడు రోజులలో ఆధారములతో ఈ క్రింది అడ్రసులో తెలుపగలరు. గడువులోపల ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు రాని ఎడల అట్టి భూమి సక్రమమే అని తలచి నా క్లయింట్ తన పేరున రిజిస్ట్రేషన్ చేయించుకొందురు.

భూమి హద్దులు: తూర్పు: 30 ఫీట్ల రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 108, ఉత్తరం: ప్లాట్ నెం. 117, దక్షిణం: ప్లాట్ నెం. 119.

(నా క్లయింట్ ఆదేశానుసారం ఇట్టి ప్రకటన జారీ చేయనైనది)

సం/- **మాచర్ల మేఘనాథ్** అడ్వకేట్,
ఇ.నెం. 18-4-4/1/A, కరీమాబాద్, వరంగల్ జిల్లా.